18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## ఫౌండేషన్ ద్వారా
# వడ్ల నందు సేవలు అభినందనీయం

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- రాజభవన్ నుండి వడ్ల నందుకి పిలుపు
- కుటుంబ సమేతంగా గవర్నర్ తో విందుకు హాజరైన వడ్ల నందు


వడ్ల నందును అభినందిస్తున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 21):కేంద్రప్రభుత్వ పథకాలను క్రిందిస్థాయి వరకు అమలు చేయడంలో మరియు కరోనా లాంటి సమయంలో ప్రతీ గ్రామానికి శనిటేషన్ అందించి ఎన్నో సామజిక సేవకార్యక్రమాలు చేస్తున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మెన్,బీజేపీ నేత వడ్ల నందు ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు వడ్ల నందు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు తన సొంత నిధులతో సేవలు అందిస్తునందుకు అభినందించారు. మిగతా 3లో

## కెజిబివిలో ఆకట్టుకున్న విద్యార్థినీల
# సాంస్కృతిక కార్యక్రమాలు

★ ముఖ్య అతిధులుగా హాజరైన ఎంపిడిఓ పద్మావతి, ఎంఇఓ సర్ధార్‌నాయక్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): మాడ్గుల మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రత్యేక అధికారిణి రేఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మాడ్గుల ఎంపిడిఓ పద్మావతి, మండల విద్యాధికారి సర్ధార్ నాయక్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి బాలికలు ప్రదర్శించిన గొల్లసుద్దులు అమితంగా ఆకట్టుకున్నది. అనంతరం కెజిబివిలో విద్యార్థినీల భోజనానికి నిల్వ వుంచిన సరుకుల నాణ్యతను ఎంపిడిఓ, ఎంఇఓలు నోడల్ ఆఫీసర్ పర్వతాలుతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రత్యేక అధికారిణి రేఖను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

# పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం పలికిన ఆలయ కమిటీ
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు
- సీఎం పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు


పోలెపల్లి ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి


పోలెపల్లి ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 21 (మేజర్‌న్యూస్): దుద్యాల మండలంలోని పోలెపల్లి ఎల్లమ్మ శ్రీ రేణుకా ఎల్లమ్మను సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. మినీ మేడారంగా పిలవబడే పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో శుక్రవారం ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. హైదరా బాద్ నుంచి హెలిక్యాప్టర్‌లో నేరుగా పోలెపల్లికి చేరుకున్న సీఎంకు దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, మల్టీ జోన్-2 ఐజీపీ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తదితరులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మిగతా 3లో

# సమస్యలను ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదు : బిజెపి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 21): బడంగ్పేట్ కార్పొరేషన్లోని పార్కు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు అక్రమంగా గురవుతున్న కాలనీల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదని భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు తో పాటు పలువురు నాయకులు అన్నారు. మిగతా 2లో

## బిటి రోడ్డు ఉన్నా..ఆర్టీసి బస్సు సౌకర్యం లేక
# తీవ్ర ఇబ్బందుల్లో విద్యార్థులు


- గిరికొత్తపల్లి నుండి పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాల్లో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్న విద్యార్థులు




రోడ్డు వసతి కలిగిన ప్రతి పల్లెకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కృషిచేస్తుంటే మట్టిరోడ్డు కాదు ఏకంగా బిటిరోడ్డు కలిగిన మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లి గ్రామానికి మాత్రం బస్సు సౌకర్యం కల్పించడానికి ఆర్టీసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం మిగతా 4లో

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో అవసరం





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 21): ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నిరుపేదకు ఎంతో అవసరం ఉంటుందని మాజీ మేయర్ అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామానికి చెందిన చిట్టి బిక్షపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం చేసుకున్న పేద కుటుంబానికి ప్రభుత్వం తరపున 60వేల రూపాయల చెక్కును రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ సుధీర్ బాబు సహకారంతో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బి ఎం సి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. అదేవిధంగా చాంద్రయాన్ గుట్టలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జరిగిన స్వామి వారి కల్యాణ వేడుకలో మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్చార్జి నాగేష్, దేవాలయ కమిటీ చైర్మన్ మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు ముదిరాజ్, నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదు : బిజెపి

**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి. రామిడి వీర కర్ణ రెడ్డి.రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి. మరియు చిత్రం శ్రీనివాస్ కాలనీల సమస్యలు, రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని నిరసన తెలిపి కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు...?కబ్జాదారులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పెంచి పోషిస్తున్నారని ఫైర్ అయ్యారు. వరద నీరు పోకుండా పెద్ద బావి ఆనంద్ రెడ్డి ఏకంగా నాలాను కబ్జా చేసి ఫంక్షన్ హాల్ ను నిర్మించి, కాలనీలా డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేశారన్నారు. నాలను కబ్జా చేసి బిజెపి నాయకులు మట్టి పోశారు అని మీడియా సమావేశంలో దెయ్యాలు వేదాలను వల్లించినట్టుగా ఉందని ఎద్దేవ చేశారు. బడంగ్పేట్ కాలనీల సమస్యలపై పోరాడుతున్న మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పై వ్యక్తిగత దూషణలను చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

### కొత్తూర్ హెచ్ఐఎల్ పరిశ్రమ సమీపంలో లారీ డ్రైవర్ మృతి

కొత్తూర్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 21): కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలోని తిమ్మాపూర్ హెచ్ఐఎల్ పరిశ్రమ సమీపంలో శుక్రవారం ఉదయం 53యేండ్ల వయసుగల లారీ డ్రైవర్ మృతిచెంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందని కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం తమిళనాడుకు చెందిన సుబ్రమణ్యం (53) ఈనెల 20న తిమ్మాపూర్ హెచ్ఐఎల్ పరిశ్రమకు పైప్ల లోడ్తో వచ్చి పరిశ్రమ స్టోర్ పక్కన ఉన్న ప్రహరీగోడవెంట పడిపోయి వుండడాన్ని తోటి డ్రైవర్ దురాయిరాజ్ గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈమేరకు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా లారీ డ్రైవర్ బహిర్భూమికి వెళ్ళి అకస్మత్తుగా కిందపడి మృతిచెందినట్లుగా వున్నట్లు, మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, అతను గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నట్లు తోటి డ్రైవర్ దురైరాజ్ తెలిపినట్లు సి.ఐ వివరించారు. ఈమేరకు దురై రాజ్ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు.

### పనికి వెళ్లిన యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ యూత్ (ఫిబ్రవరి 21): పనికి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, పహాడీ షరీఫ్ గ్రామం, మహమ్మదీయ కాలనీలో నివాసముంటున్న హసీనా బేగం కు ఇద్దరు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె చిన్న కుమార్తె ముంతాజ్ బేగం (25) మోయిన్ బాగ్ లోని జేకే ఫంక్షన్ హాల్ లో కూలిగా పనిచేస్తుంది. ఈనెల 19న ఉదయం 7 గంటలకు ఆమె చిన్న కుమార్తె జేకే ఫంక్షన్ హాల్ కు పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళింది. కానీ ఆమె ఇంటికి తిరిగి రాలేదు. తన కుమార్తె ఫోను కు సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్ చూపించింది. దీంతో తన కూతురి గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఫలించలేదు. అయితే ఫంక్షన్ హాల్ లో పనిచేస్తున్న దేవానంద్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ హసీనా బేగం పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన బోరు మోటర్కు ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 21) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలోని వాటర్ ఫిల్టర్ అనేకసార్లు రిపేర్ అవడం వల్ల గ్రామప్రజలకు సక్రమంగా ఫిల్టర్ వాటర్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటుండగా మంచి నీటి సమస్య విషయాన్ని తలకొండపల్లి మాజీ జడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ దృష్టికి రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు తీసుకెళ్ళగా స్పందించిన ఉప్పల వెంకటేష్ ఫిల్టర్ వాటర్కు సంబంధించి కొత్త మోటార్ అదేవిధంగా వాటర్ ఫీల్టర్కు సంబందించిన పరికరాలు ఇప్పించడం జరిగింది. రాంపూర్ గ్రామానికి కొత్త మోటర్, పరికరాలు ఇప్పించినందుకు ఉప్పల వెంకటేష్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని రాంపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ సర్పంచ్ మన్నెమ్మ యాదయ్య, మాజీ ఆలయ చైర్మన్ శ్రీశైలం యాదవ్, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, రాంపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు, నాయకులు, యువ నాయకులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ పంపిణి



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 21) : మండల కేంద్రానికి చెందిన మహేశ్వరి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా మహేశ్వరికి మంజూరైన16 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, తుమ్మ నరసింహ, మీసేవ మల్లేష్ , బోళ్ల యాదగిరి, పెరుమండ్ల సురేష్ , గణేష్ , జూలపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మాడ్గుల, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 21): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సింగిల్విండో మాజీ డైరెక్టర్ మెట్టు వెంకటయ్యగౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ మేరకు వెంకటయ్యగౌడ్కు ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరుచేయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలను కోరగా వారి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి చేతులమీదుగా బాధితుడి కుమారుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు మెట్టు మహేష్గౌడ్కు అందజేసినట్లు కాట్ల యాదయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, యువజన కాంగ్రెస్ నాయకులు కాట్ల మహేందర్ గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు ఆయన వివరించారు.

### మతి స్థిమితం లేని వ్యక్తిని మాతృదేవోభవ ఆశ్రమం చేరదీసిన ఉదంతం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 21): మానవత్వం చట్టుకున్న ఆదిభట్ల పోలీసులు మాతృదేవోభవ అనాధాశ్రమం ఆధ్వర్యంలో మతిస్థిమితం లేని వ్యక్తి చేరదీసి మాతృదేవోభవ అనాధాశ్రమానికి చేర్చారు. బొంగులూరు పరిసర ప్రాంతాల్లో మతిస్థిమితం లేని వ్యక్తి నిర్మానుష్య ప్రాంతంలో గత మూడు నాలుగు రోజులుగా మాసిన బట్టలు, కాలికి గాయంతో దుర్భరమైన స్థితిలో తిరుగుతూండగా స్థానికులు గమనించి మాతృదేవోభవ అనాధాశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి కి సమాచారం అందించడంతో వారితో కలిసి అక్కడికి వెళ్లి ఆ వ్యక్తి వివరాలు కనుక్కోగా తన పేరు మురగదాస్ తమిళనాడు అని మాత్రమే చెబుతున్నాడని దీనితో అతన్ని పరిస్థితిని గమనించి ఆదిభట్ల ఎస్సై వెంకటేష్ సమక్షంలో ఆ వ్యక్తిని చేరదీయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ... మతిస్థిమితం సరిగా లేని అభాగ్యులను చరదీసి వారికి అన్ని రకాల వసతి మానసిక వైద్యాన్ని అందించి మామూలు మనుషులుగా మార్చి కుటుంబ సభ్యులకి చెంతకు చేరుస్తున్న గట్టుగిరి సేవలను కొనియాడారు. వారు చేసే కార్యక్రమాలకు రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదిభట్ల పోలీస్ తరఫున ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది ఆదిభట్ల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరమశివుడి మహా పడిపూజ

**– స్వాములకు అన్నదానం చేసిన తలారి ప్రేమ్ కుమార్**



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 21) : ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ అన్నారు. శుక్రవారం విద్యానగర్ ఫేస్ 2 లో శివస్వాములు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తలారి ప్రేమ్ కుమార్ స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాపడిపూజలో శివస్వాములతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

# పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి క్రిష్ణారావు, ఎమ్మెల్యేలు బుయ్యాని మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి తదితరులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులు సీఎంను ఆశీర్వదించారు. అక్కడి నుంచి నారాయణపేట జిల్లా కేంద్రంలో బహిరంగ సభకు వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సీఎం రేవంత్‌రెడ్డి కరచాలనం చేస్తూ అప్యాయంగా పలకరించారు. సీఎం పర్యటన నేపథ్యంలో సీఎం సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేవారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, తహసీల్దార్ కిషన్‌నాయక్, డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్‌బాబు, ఆర్‌ఐ నవీన్, కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు నందారం ప్రశాంత్, నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్, రాంచంద్రారెడ్డి, అంజిల్‌రెడ్డి, వెంకట్రాములుగౌడ్, మల్లికార్జున్, మల్లేశం, నర్సిములునాయుడు, దేశ్యానాయక్, సంతోష్‌నాయక్, భీమయ్య గౌడ్, రాజేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో కరచాలనం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం...

- ప్రత్యేక పూజలు నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 21):తాండూర్ మండల పరిధిలోని బెల్కటూర్ గ్రామంలో శుక్రవారం శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కల్యాణం కనులపండువగా జరిగింది. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొనడంతోపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. అనంతరం గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, గాండ్ల సంగప్ప, గ్రామస్తులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జెన్నె నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్, జర్నప్ప, తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, గౌతపూర్ యువ నాయకులు రామ్ చంద్ర రెడ్డి, రాస్నం మల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,హరీశ్వర్ రెడ్డి, శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి వెంకట్




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః దోమ మండల విద్యాధికారి వెంకట్ ప్రాథమిక పాఠశాల రాకొండ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఎంరోల్మెంట్ క్లాస్ వారిగా బాలురు-బాలికలు వివరాలు, ఎఫ్ ఏ 1,ఎఫ్ ఏ 2,ఎస్ ఏ 1,ఎఫ్ ఏ 3 ఆన్లైన్ ఎంట్రీ 100% చెయ్యాలి ఎఫ్ ఎల్ ఎన్ – బేస్ లైన్ ఎల్ ఐ పి , మిడ్ లైన్ ఆన్లైన్ ఎంట్రీ 100% కంప్లిట్చెయ్యాలి, అపార్ ఐడి జనరేషన్ పూర్తి చెయ్యాలి ,ఏ ఏ పీసీ పెండింగ్ వర్క్ సమాచారం (ఓ యస్ సి )బడి బయటి పిల్లల సమాచారం మీ స్కూల్ లో నెల నుండి బడికి రాని విద్యార్థుల డిటైల్స్ టాయిలెట్ లేని స్కూల్ ,కంపాండ్ వాల్, కిచెన్ షెడ్ వివరాలు యూ డైస్' లో స్టూడెంట్స్ – టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,ఎం డి యం మెస్సేజ్ రోజు వారిగా పంపాలి రాగి జావా,ఎం డి యం మెనూ ఫాల్లో చేయడం, వంట పరికరాలు క్లిన్ చేయడం,ఎఫ్ ఆర్ సి ,సి గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, ప్రశాస్త్ అప్ పూర్తి చేయడంటీ ఎల్ యం తో విద్య బోధన చెయ్యాలి, యూనిఫామ్ డిక్లరేషన్ ను ఆన్లైన్ చెయ్యాలి,తదితర అంశాలు గురించి ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి,ఉపాధ్యాయులక్రాంతి కుమార్, చెన్నయ్య కు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, మజ్జిగ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# షామీర్పేట్ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డుల పరిశీలన

షామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః షామీర్పేట్ తహసిల్దార్ కార్యాల యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం తహసిల్దార్ యాదగిరిరెడ్డి రికార్డుల వివరాలను అదనపు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ రికార్డ్ రూమ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రవణ్, డిప్యూటీ తహసిల్దార్ సంయుక్త తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఫౌండేషన్ ద్వారా వడ్ల నందు సేవలు అభినందనీయం



గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో వడ్ల నందు కుటుంబ సభ్యులు.

మొదటిపేజీ తరువాయి... రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిన దాంట్లో వడ్ల నందు కృషి అదేవిధంగా కరోనా సమయంలో ప్రజలకు సేవ చేయడం,పేద ప్రజల వైద్యం కోసం సహాయం చేయడం ,పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం, చనిపోయిన వారి కుటుంబాలకు అండగా అంత్యక్రియలకు, క్రీడలకు దేవాలయకు, మహాత్ముల విగ్రహాలకు సహాయం చేయడం అభినందనీయమని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

# దాదాపూర్ టీబీ క్యాంపు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః దోమ మండల పరిధిలోని దాదాపూర్ టీబీ క్యాంపును సబ్ సెంటర్లో నిర్వహించారు. రెండు వారాల నుంచి దగ్గు రావడం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం తెమడల్లో రక్తం పడడం ఇవి లక్షణాలు ఉన్నవారు మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దోమలో టిబి మందులు ఉచితంగా ఇవ్వబడును టిబి పేషెంట్‌కు ప్రతినెల పౌష్టిక ఆహారం కోసం 1000 రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వడం జరుగుతుందని మండలంలో ఉన్న ప్రజలు అందరికీ టిబి వచ్చిన దోమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటయిఅన్ని ఎవరు భయపడాల్సిన అవసరం లేదుఅన్ని అన్నారు. శుక్రవారం నాడు 25 మంది టిబి శాంపిల్ ఇవ్వడం జరిగిందిఅన్ని తెలిపారు.ఇప్పుడు బీసీజీ వ్యాక్సిన్ 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల పైబడిన వాళ్లందరికీ బీసీజి వ్యాక్సిన్ అందుబాటులోకి త్వరలో రానుంది అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, సి హెచ్ ఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ వజ్ర మాల, టిబి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వై జర్ గోపాల్,టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశ వర్కర్లు మాధవి, లక్ష్మి, గౌరమ్మ, అంజమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కీసర ప్రధాన రహదారిపై మట్టికుప్పలు

- వాహనదారులకు తీవ్ర ప్రమాదం!
- శివరాత్రికి ముందు వెంటనే తొలగించాలి – ప్రజల విజ్ఞప్తి





**కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,21):** కీసర ప్రధాన రహదారిలో నితిన్ హాస్పిటల్ ఎదురుగా రోడ్డుపై ఉన్న ఇసుక, మట్టిని గత వారం శుభ్రం చేసినప్పటికీ, అవి పక్కనే ఇళ్ల ముందు, దుకాణాల ముందు కుప్పలుగా పేరుకుపోయాయి. ఈ మట్టికుప్పల వల్ల ఏర్పడే దుమ్ము వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ సమస్యపై స్థానికులు కీసర మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే వారు “ఇది మున్సిపల్ శాఖకు సంబంధించినది కాదు, రోడ్లు-భవనాలు శాఖ వారు నిర్వహించారు, వారే ఈ మట్టికుప్పలను తొలగించాలి” అంటూ పక్కన పెట్టేశారు. అయితే, వారం రోజులకు పైగా గడుస్తున్నా, ఆర్&బీ శాఖ అధికారులు స్పందించక పోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహాశివరాత్రి సమీపిస్తున్న ఈ సమయంలో, ఈ రహదారిపై భారీగా వాహనాలు సంచరించే అవకాశం ఉంది. ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మట్టికుప్పలను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిటి రోడ్డు ఉన్నా..ఆర్టీసి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందుల్లో విద్యార్థులు


- గిరికొత్తపల్లి నుండి పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాల్లో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్న విద్యార్థులు
- గిరికొత్తపల్లి నుండి గతంలో మాధిరిగా ఇర్విన్, మాడ్గుల మీదుగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసి బస్సును నడిపితే ఇబ్బందులు తొలగిపోతాయంటున్న స్థానికులు
- బస్సు సౌకర్యం కొరకు గ్రామస్థులు ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి విన్నపించినా నేటికి ఫలితం కరువైన వైనం
- విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళేందుకు వీలుగా ఆర్టీసి బస్సును నడుపాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): రోడ్డు వసతి కలిగిన ప్రతి పల్లెకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కృషిచేస్తుంటే మట్టిరోడ్డు కాదు ఏకంగా బిటిరోడ్డు కలిగిన మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లి గ్రామానికి మాత్రం బస్సు సౌకర్యం కల్పించడానికి ఆర్టీసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతుండడంతో పాటు గతంలో పాఠశాలలు, కళాశాలల వేళలకు అనుగుణంగా నడిపే బస్సును రద్దుచేసినట్లు స్థానికులు మండిపడుతున్నారు. ప్రస్తుతం కల్వకుర్తి ఆర్టీసి డిపోకు చెందిన బస్సు రాత్రిపూట గ్రామంలో బసచేసి తెల్లవారుజామున్నే తిరిగి బయలుదేరుతుండడంతో కూరగాయలు, పాడిరైతులకు మేలు చేకూరుతున్నప్పటికి గ్రామం నుండి నిత్యం ఇర్విన్, మాడ్గుల, ఇబ్రహీంపట్నం, హైద్రాబాద్‌ల్లోని పాఠశాలలు, కళాశాలలకు విద్యాభ్యాసం కొరకు రాకపోకలు సాగించే సుమారు 50మంది విద్యార్థినీ విద్యార్థులకు బస్సు సౌకర్యం అందుబాటులో లేక ప్రైవేటు వాహనాల్లో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు, నాయకులు గతంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపించగా వెంటనే స్పందించిన ఆయన పాఠశాలలు, కళాశాలల పనివేళలకు అనుగుణంగా బస్సును నడుపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించినప్పటికి నేటికి ఎలాంటి ఫలితం లేదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు నిత్యం పాఠశాలలకు వెళ్ళి రావడానికి ప్రైవేటు ఆటోల్లో కిక్కిరిసి వెళ్తుండడంతో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుందోనన్న బెంగతో నిత్యం ఆందోళనకు గురవుతున్నట్లు గ్రామస్థులు వివరించారు. ఇప్పటికైనా కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం డిపోల ఆర్టీసి అధికారులు స్పందించి బిటిరోడ్డు వసతి కలిగిన తమ గిరికొత్తపల్లి గ్రామానికి పాఠశాలలు, కళాశాలల వేళలకు అనుగుణంగా ఆర్టీసి బస్సును నడిపేలా చూడాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### మాడ్గుల మీదుగా గిరికొత్తపల్లికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలి

**గోరటి కార్తీక్, యువజన కాంగ్రెస్ నాయకులు**




తమ గ్రామం నుండి నిత్యం ఇర్విన్, మాడ్గుల, మాల్, ఇబ్రహీంపట్నం వంటి దూరప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సుమారు 50మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. వారికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేక ప్రైవేటు ఆటోల్లో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం తమ గ్రామం నుండి ఇర్విన్, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, మాల్ మీదుగా హైద్రాబాద్‌కు గతంలో మాధిరిగా ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకు అధికారులు ఆర్టీసి బస్సును నడిపేలా చర్యలు చేపట్టాలి. గిరికొత్తపల్లి నుండి ఇర్విన్, ఆమనగల్లు, మాడ్గుల, మాల్, ఇబ్రహీంపట్నం, హైద్రాబాద్ వంటి దూరప్రాంతాలలో ఉన్న పాఠశాలలు, కళాశాలలకు వె ళ్ళి తిరిగి ఇండ్లకు చేరుకోవడానికి విద్యార్థినీ, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసి అధికారులు స్పందించని పక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆమనగల్లు – చారగొండ ఆర్టీసి బస్సును అడ్డుకొని ధర్నా నిర్వహించడం ఖాయం

## ఘనంగా శివస్వాముల మహాపడి పూజ

### -ప్రతి ఒక్కరు శివనామస్మరణ జపించాలి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 21): చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలో శుక్రవారం ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్‌కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్ ఆధ్వర్యంలో సురేష్ పంతులు కరకములచే శివస్వాముల మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, శివలింగానికి రుద్రాభిషేకం, సహస్రనామావాళి, శివస్తోత్రం, శివర్చాన, పుష్పాభిషేకం, హారతి, భజన కార్యక్రమాలు నిర్వహించారు. 12మెట్లపై పూలు, పండ్లు కర్పురంతో అలంకరించి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... శివనామస్మరణం చేస్తే సకల పాపాలు తొలగిపోతాయని, మానవాళికి శివుని ఆజ్ఞా తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతిరోజు శివుని స్మరించుకోవాలన్నారు. ఈసందర్భంగా గ్రామం శివనామస్మరణతో మర్మోగింది. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, ముడిమ్యాల సోసైటీ వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మాజీ సర్పంచులు రవీందర్‌రెడ్డి, పడాల ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండు, సర్వేయర్ శంకర్, ఆయా గ్రామాల నాయకులు, శివ భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేఎంసీ శాంతినగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని మాజీ డిప్యూటీ మేయర్‌ను కోరిన కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిని కాలనీవాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాంతినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని శాంతినగర్ లో సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను కలుస్తానన్నారు. శాంతినగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామని వివరించారు. సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మాజీ డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చినట్లు శాంతినగర్ కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన శివాజీ మందిర్ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాత




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 21): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనీలో జాట్ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శివాజీ మందిర్ ప్రారంభోత్సవాన్ని ముఖ్యఅతిథిగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాతా రెడ్డి పాల్గొని, ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ గొప్ప యోధుడని మరాఠా ప్రజలకు ఎల్లవేళ అండదండగా ఉంటూ పరిపాలన కొనసాగించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, ప్రతాపరెడ్డి, గిరి ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.


## మల్లికార్జున స్వామి ఆలయానికి విరాళాలు అందించిన పామేన భీమ్ భారత్



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 21 ) : షాబాద్ మండల కేంద్రంలోని దమర్లపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలోని లింగారెడ్డిగూడ,సాయి రెడ్డిగూడ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారిని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ దర్శించుకుని, ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 50,000/- రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికై ప్రభుత్వంతో మాట్లాడీ రోడ్డు పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, డిసిసి ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంటా రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరిమల్లేష్ , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్, జాంగిర్ వీరితోపాటు గ్రామస్తులు శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,లక్ష్మయ్య వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మల్లారెడ్డి,విట్టలయ్య యాదిరెడ్డి, ముత్యాల్ రెడ్డి,మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,,ప్రవీణ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, బోకుల రవీందర్,నందు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాము

● పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః దోమ మండలపరిధిలో ని శివారెడ్డి పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మొదటి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదవాళ్లకు ఇల్లు కట్టియాలనే ప్రధాన లక్ష్యంతో 5 లక్షల రూపాయలతో, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామానికి పూర్తిస్థాయి లబ్ధిదారులకు ఇల్లు కట్టిస్తున్నామని ఈ సందర్భంగా శుక్రవారం శివ రెడ్డి పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టడానికి భూమి పూజ చేశామని తెలిపారు..ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి ప్రభుత్వం ఉచిత ఇసుకను ఇసుకతో పాటు సీకు, సిమెంటు లాంటి వాటిని కూడా తక్కువ ధరకు ఇచ్చేటట్టు మాట్లాడుతామని తెలిపారు..

ప్రతి సంవత్సరం 35000 ఇండ్లు కట్టేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని ఐదేళ్లలో సుమారు 20 వేల ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక ఇల్లు కూడా ఈ పరిగి నియోజకవర్గంలో కట్టియలేదని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో ప్రతి పేదవాడికి ఇల్లు అందియడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఇదే కాకుండా రైతు భరోసా ద్వారా ఎకరాకు 12 వేల రూపాయలను ఇస్తున్నామని ఉచిత కరెంటు 500 కి సిలిండర్ లాంటి పథకాలతో పేదవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఉందని తెలిపారు.. శుక్రవారం నాడు నారాయణపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి స్పష్టంగా నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని తెలిపారని ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపిస్తారన్ని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి,మాలి శివ కుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ టెక్నాలజీతో ప్రాథమిక విద్యలో విప్లవం

★ ఎఫ్ఎల్ఎన్ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరాసి (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్లను ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఎంపికైన ఆరు జిల్లాల కలెక్టర్లు పాల్గొనగా, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు, జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ్ కుమారి పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేసి, ఎఫ్ఎల్ఎన్ ఏఐ టూల్ సహాయంతో భాషా, గణిత సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచనున్నా రు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా




కలెక్టర్ గౌతం పోట్రు మాట్లాడుతూ, ఇప్పటికే సదుపాయాలున్న పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభిస్తాం. మరిన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు అందుబాటులోకి తెచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం అని తెలిపారు. ప్రాథమిక విద్యలో నూతన మార్పులకు దారి చూపే ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం...

● డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ఃసీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి తెలిపారు. శుక్రవారం కుల్కచర్ల గ్రామానికి చెందిన రాజు గౌడ్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ చిలిమిళ్ల ఆనందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ తమ్మలి రాంచంద్రయ్య, అంగడి రాజు, నాగని ఎల్లయ్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, స్థానిక నాయకులు కాకి నరహరి, చెవుల శ్రీను, మురళి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కున అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

# బంటార మండలంలో మేకల సంతను ప్రజలు ఉపయోగించుకోవాలి

● మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



బంటారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ః బంటారం మండలంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో గొర్రె మేకల సంతను ఏర్పాటు చేయడంతో బంటారం మండల ప్రజలకు మారుమూల గ్రామ ప్రజలకు ఎంతో ఒక ఉపయోగకరంగా ఉందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం బంటారం మేకల సంతను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల కర్ణాటక గ్రామ ప్రజలకు ఈ సంత ద్వారా ఎంతోఉపయోగకరంగా ఉందని ప్రతి శుక్రవారం ఉదయం ఆరు గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంటారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పోచార వెంకటేశం, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్‌లు పి యాదగిరి, శాఖం నర్సింలు, మార్కెట్ కమిటీ బృందం మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, రొంపల్లి మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్, బంటారం జనగాం ప్రభాకర్ యాదవ్, వెంకటయ్య, వివిధ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ

● కార్యకర్తకు పార్టీ నాయకులు ఆర్థిక సహాయం



ప్రభాకర్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 21) : పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామం అన్నానగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభాకర్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి, పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, సీనియర్ నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం పరామర్శించి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అంధోళన వీడి మెరుగైన వైద్యం చేయించుకోవాలని, ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## ఎల్లమ్మ తల్లీ కరుణించమ్మా...

● భక్తిని చాటుకున్న శివసత్తు ఎన్.దస్తప్ప




కొడంగల్, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): తెలంగాణలో మినీ మేడారంగా జరిగే కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో శుక్రవారం ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమంలో ఎల్లమ్మ తల్లీ కరుణించమ్మా..మమ్మేలు తల్లీ..అంటూ భక్తులు అమ్మవారిని కొలిచారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన శివసత్తు ఎన్.దస్తప్ప శుక్రవారం జరిగిన సిడె కార్యక్రమంలో ఎల్లమ్మ దేవతా విగ్రహంతో సిడె ముందు నడుస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ప్రతీ సంవత్సరం పోలెపల్లి జాతర ఉత్సవాల్లో శివసత్తు ఎన్.దస్తప్ప అమ్మవారి విగ్రహంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తన భక్తిని చాటుకుంటున్నాడు. ఆలయం చుట్టు ప్రదక్షిణ చేస్తున్న సమయంలో అమ్మవారి విగ్రహంపై భక్తులు పసుపు, కుంకుమ చల్లుతూ ఎల్లమ్మ తల్లీ చల్లంగా చూడమ్మా అంటూ వేడుకున్నారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి...

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
అనేమోని నర్సింలు యాదవ్



విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్న నర్సింలు యాదవ్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ఃపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేమోని నర్సింలు యాదవ్ పేర్కొన్నారు. జనవరి 26న మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారానికి ఒకరోజు విద్యార్థులకు స్నాక్స్ అందిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం విద్యార్థులకు స్నాక్స్ అందించారు. ఈ సందర్భంగా నర్సింలు యాదవ్ మాట్లాడుతూ... ఇప్పటి నుండి ప్రతి వారానికి ఒకసారి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తానని చెప్పారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధా, శేరి శ్రీనివాస్ రెడ్డి, రాకేష్ యాదవ్, బల్ రాజ్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, వినయ్ యాదవ్, అశోక్ యాదవ్, బోయిని కృష్ణ, మహేష్, బుగ్గన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలివ్వండి

★జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కు అంబోజి శ్రీనివాస్ వినతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు తన వంతు సహకారంగా నిధులు కేటాయిస్తుందని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించకుండా అడ్డుపడుతుందని రంగారెడ్డి జిల్లా దిశ కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, సంతోష్, దూడల శివ, బిజెపి నాయకులతో కలిసి కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన వివరాలివ్వాలని, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను కోరుతూ వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం 2018వ సంవత్సరం నుండి జనవరి 31, 2025 వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, అమృత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, స్మార్ట్ సిటీ మిషన్స్ ద్వారా విడుదలైనటువంటి నిధులు, పూర్తయిన పనులకు సంబంధించిన వివరాలు అందించాలని అంబోజి శ్రీనివాస్ కమిషనర్ ను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లా వ్యాప్తంగా అమలు అయ్యే విధంగా దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారని, ఈ మేరకు జిల్లా దిశా కమిటీ సభ్యునిగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, జిహెచ్ఎంసి డివిజన్లలో పర్యటిస్తున్నామని తెలిపారు.

## నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి :ఎంపీడీవో బాలశంకర్



మంచాల, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 21): ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లోని నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడివో బాల శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నోముల గ్రామంలోని నర్సరీని, ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో సందర్శించి విద్యార్థుల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం ప్రతిరోజు ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మధ్నాహ్న భోజనం కోసం అందించే సరుకుల్లో నాణ్యత లోపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నర్సరీలో ఏయే మొక్కలు పెంచుతున్నారో పరిశీలించారు. మొక్కలకు ఉదయం, సాయంత్రం నీళ్లు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిచ్చిమొక్కలు పెరిగితే వెంటనే తొలగించాలని, వాచర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నర్సరీలపై షెన్నెట్లను మొక్కలకు గాలి తగిలేలా ఏర్పాటు చేయాలని సూచించారు. నర్సరీలో పదివేల మొక్కలు పెంచాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా మొక్కలను సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సుభద్రాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ రుక్మిణి. కారోబార్ దూసరి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు నర్సులు జిల్లా స్థాయి ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్లుగా ఎంపిక



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)విధులను సేవానిరతి, అంకితభావంతో పనిసేస్తున్న ఆమనగల్లు కమ్యూనిటి హెల్త్ సెంటర్ నర్స్ లు ఎంఎస్. సుచేత, మేరీరత్న జ్యోతి లు జిల్లా స్థాయిలో ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్ లుగా ఎంపికయ్యారు. ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం జిల్లా కో - ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా అధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిటెండెంట్ డాక్టర్ నాగరాజు లు వారికి కొండాపూర్ లోని ఏరియా ఆసుపత్రి కార్యాలయంలో ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్ ల పురస్కారం, ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ పర్యటన



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 21): శుక్రవారం రంగారెడ్డి జిల్లా దిశ కమిటీ మెంబర్ అంబోజీ శ్రీనివాస్ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ కీసర కృష్ణారెడ్డితో కలిసి 2018 వ సంవత్సరం నుండి జనవరి 31, 2025 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత్ మిషన్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్వచ్ఛ భారత్ మరియు స్మార్ట్ సిటీ మిషన్స్ ద్వారా విడుదల నిధుల పూర్తి పనులు మరియు మిగిలిపోయిన పనులు వివరాలను కోరుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఎం జ్ఞానేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలో మునిసిపల్ కార్పొరేషన్లు మునిసిపాలిటీలు గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లా వ్యాప్తంగా అమలు అయ్యే విధంగా దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఈ మేరకు జిల్లా దిశా కమిటీ మెంబర్గా ముందుగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు మునిసిపాలిటీలు గ్రామపంచాయతీలు జిహెచ్ఎంసి డివిజన్లో పర్యటిస్తున్నామని అందులో భాగంగా శుక్రవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మిార్పేట్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

కమిషనర్‌ను కోరిన కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు ఎంత దూరమైనా వెళ్తానని కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. బైరాగిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రహారీగోడ పడిపోయింది. కొన్ని గోడలకు క్రాక్స్ రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పూలపల్లి కృష్ణారెడ్డి స్పందించారు. వెంటనే పాఠశాల ప్రిన్సిపల్ ఇంద్రమ్మతో మాట్లాడి అక్కడే ఉన్న విషయాలు తెలుసుకొని తక్షణమే కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్రతో కలిశారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ఎదురయ్యే సమస్యలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. స్థానికంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్పోరేషన్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించిన వారిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, భోగాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి

## ఢిల్లీ ఆర్ఎస్ఎస్ సభ్యులను కోరిన గణపతి చించోలే



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పలు అభివృద్ధి పనులకు సహకరించి, కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయాలని, ఢిల్లీ ఆర్ఎస్ఎస్ ఆర్కే పురం సభ్యులు డాక్టర్ దినేష్ ఉపాధ్యాయున్ని శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు గణపతి చించోలే కోరారు. ఢిల్లీ ఆర్ఎస్ఎస్ సభ్యులు దినేష్ ఉపాధ్యాయియ్ శుక్రవారం శ్రీరామ కాలనీలో నివాసముంటున్న గణపతి చించోలేవాసానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించి, కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21) : మండల పరిదిలోని హర్యానాయక్ తాండకు చెందిన నవీన్ నాయక్ దంపతుల వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, టిపిసిసి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, తుమ్మ నరసింహ, పుట్ట పాండు, కుమ్మరి ఆంజనేయులు, మీసేవ మల్లేష్ , బోళ్ల యాదగిరి, పెరుమండ్ల సురేష్ , గణేష్ , జూలపల్లి శీను, తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మమత దేబి తన ముగ్గురు పిల్లలు, తన సోదరీ రాహుల్ కుమారి(19)తో కలిసి మామిడిపల్లి గ్రామంలో నివాసముంటున్నారు. ఆమె సోదరి రాహుల్ కుమారి ఆర్ జిఐ ఎయిర్ పోర్ట్ లో పనిచేస్తుంది. అయితే ఈనెల 19న రాత్రి 11 గంటలకు వారంతా భోజనం చేసి నిద్రపోయారు. మధ్యరాత్రి రెండు గంటలకు మమత దేబి వాష్ రూమ్ వెళ్లడానికి మేల్కొనగా, ఆమె సోదరి ఇంట్లో కనిపించలేదు. దీంతో ఆమె సోదరి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. రితేష్ రామ్ అనే వ్యక్తి తన సోదరిని తీసుకెళ్లి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ, మమత దేబి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గ్రామదేవతల విగ్రహప్రతిష్టాపనోత్సవాలకు భక్తులంతా తరలిరావాలి

## కలకొండలో ఈనెల 23 వరకు ఈదమ్మ, పోచమ్మ, చెన్నకేశవస్వామి విగ్రహప్రతిష్టాఫనోత్సవాలు ▶▶ ఆలయాల పునర్నిర్మాణ దాత

## చింతపల్లి వెంకటయ్యగౌడ్ దంపతులకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు : బిజెపి సీనియర్ నాయకులు ఎగిరిశెట్టి సైదులు ప్రజాపతి


ఆలయ నిర్మాణ, ఉత్సవ నిర్వాహణ దాతకు కృతజ్ఞతలు తెలుపుతున్న సైదులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో ఈనెల 23వరకు గ్రామ దేవతలైన ఈదమ్మ, పోచమ్మ, చెన్న కేశవస్వామి విగ్రహ ప్రతిష్టా పణోత్స వాలు నిర్వహిం చడం జరుగుతున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు ఎగిరిశెట్టి సైదులు ప్రజాపతి తెలిపారు. ఈదమ్మ, పోచమ్మ దేవతలతో పాటు చెన్నకేశ వస్వామి ఆలయాల నిర్మాణ దాత, ప్రతిష్టాపణోత్సవాల నిర్వాహకులు చింతపల్లి వెంకటయ్యగౌడ్, ఉమాదేవి దంపతులకు గ్రామస్థులు, భక్తుల తరపున కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు శుక్రవారం సైదులు ప్రజాపతి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలలో భాగంగా తొలిరోజు ఈదమ్మ, పోచమ్మ, చెన్నకే శవస్వామి విగ్రహాల ఊరేగింపు కార్య క్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఉత్సవాల్లో రెండోరోజు శనివారం అమ్మవార్లకు ఉదయం 4గంటలకు పుట్ట మైలలు, 5గంటలకు గణపతి హోమం, ఉదయం 6గంటలకు చెన్నకేశవస్వామి విగ్రహ ప్రతిష్ట, మధ్యాహ్నం 2గంటలకు భక్తులకు అన్నదానం అనంతరం మధ్యాహ్నం 3గంటలకు గ్రామదే వతలకు బోనాలు సాయంత్రం 5గం టలకు పుట్టబంగారం, రాత్రి 8గంటలకు ఈదమ్మ, పోచమ్మ దేవతల చరిత్ర ఉం టుందని సైదులు ప్రజాపతి వివరించారు. అదేవిధంగా ఈనెల 23న అమ్మవార్లకు అభిషేకాలు, ఉదయం 5గంటలకు ఈదమ్మ, పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపణ, హోమం, 7గంటలకు అ మ్మవారి కళ్యాణం, బోనాలు కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివ రించారు. ఆయా కార్యక్రమాలకు మం డలంలోని అన్ని గ్రామాల భక్తులు హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని సైదులు ప్రజాపతి కోరారు.


గ్రామదేవతల ఆలయాల నిర్మాణ దాత దంపతులు

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖకు అధికారిక ఆహ్వానం





కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి21):
తెలంగాణ రాష్ట్ర ప్రముఖ శైవక్షేత్రం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న ఈ వైభవానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ పాలక మండలి సభ్యులు అధికారికంగా ఆహ్వానించారు.
శుక్రవారం, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, కీసరగుట్ట దేవాలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.
అదే విధంగా, ఆలయ పాలక మండలి సభ్యులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

**బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష**

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కీసరగుట్ట ఈవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ పాలక మండలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫౌండర్ ట్రస్టీ సభ్యులు, భక్త సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాల ముఖ్య అతిథులు, కమిటీ సభ్యుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ఈవో సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజి రెడ్డి, ఫౌండర్ ట్రస్టీ సభ్యులు తటాకం రమేష్ శర్మ, తటాకం ఉమాపతి శర్మ, తటాకం వెంకటేష్ శర్మ, దేవాలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జూపల్లి సాయిలు, మొరుగు ముత్యాలు, నల్ల మధుసూదన్ రెడ్డి, రెడ్డబోయిన ప్రవీణ్ ముదిరాజ్, కందాడి రాజిరెడ్డి, శ్యామల అమరేందర్, దుండిగళ్ళ దుర్గాప్రసాద్ గౌడ్, నల్లోల కుమార్, సగ్గు అనిత, రాపోలు శంకరయ్య, పాముకుంట ప్రభాకర్ గౌడ్, కృష్ణా రెడ్డి, కీసర మాజీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ, యువ నాయకుడు భాను శర్మ తదితరులు పాల్గొన్నారు.
అలాగే, టీ.పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్కు కూడా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.

**భక్తులకు స్వాగతం**

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ పాలక మండలి తెలిపింది. ప్రధాన రోజుల్లో ప్రత్యేక దర్శన, ఉచిత అన్నదానం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఆలయ పాలక మండలి సభ్యులు, స్థానిక నాయకులు, భక్త సంఘాలు సమష్టిగా కృషి చేస్తున్నారు.

# పాదచారిని ఢీకొట్టిన బైక్ – ఒకరు మృతి, మరొకరికి గాయాలు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21): కడ్తాల్ మండల పరిధిలోని ముచ్చర్లగేట్ సమీపంలో ఈనెల 20న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రోడ్డుపక్కన నడుచుకుంటు వెళ్తున్న పాదచారిని వెనుకనుండి వచ్చిన బైక్ ఢీకొట్టిన ఘటనలో గుర్తుతెలియని పాదచారి అక్కడికక్కడే దుర్మరణం చెందగా, బైక్‌పై ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలైనట్లు కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ప్రమాదం గురించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 20న రాత్రి అందాజా 7-30గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు పక్కనుండి నడుచుకుంటు వెళ్తుండగా వెనునుండి వచ్చిన పల్సర్ బైక్ పాదచారిని వేగంగా వచ్చి ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందినట్లు సి.ఐ తెలిపారు. మృతుడి శరీరంపై నీలం రంగు టీషర్టు, బ్లాక్ ప్యాంట్ సెక్యూరిటీ గార్డ్ డ్రెస్ వున్నదని, నడుముకు సెక్యూరిటీ బెల్ట్ ఎస్ అను సెక్యూరిటీ గుర్తు కలిగివున్నట్లు, మృతుడి వయస్సు అందాజ 40 సంవత్సరాలు ఉంటాయని సి.ఐ వివరించారు. మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి వద్ద ఒక పచ్చని కవరులో ఒక దుప్పటి ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పాదచారిని ఢీకొట్టిన పల్సర్ బైక్ నడిపిన వ్యక్తికి కూడ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించడం జరిగినదని, మృతిచెందిన వ్యక్తి వివరాలు తెలిసినవారు 8333993536, 87125 68298, 9493628100 నంబర్లకు సమాచారం అందించాలని సి.ఐ శివప్రసాద్ కోరారు.

## ఉగ్రవాదంతో దేశ భద్రతకు, శాంతికి విఘాతం - ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉగ్రవాదం దేశ భద్రతకు, శాంతికి అసమాన ముప్పుగా ఏర్పడిందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేసారు. దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్లు సంభవించి నేటికీ 12 ఏళ్ళు పూర్తైన సందర్భంగా దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్లు జరిగిన ప్రాంతంలో ఆమ్ ఆద్మీ పార్టీ బాంబు పేలుళ్లు మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఉగ్ర దాడులు చేయడం ద్వారా ప్రాథమిక మానవ హక్కులకు ఉల్లంఘన జరుగుతుందని అన్నారు. భారత దేశంలో శతాబ్దాలుగా మతాల మధ్య సామరస్యంతో శాంతియుతంగా కలిసి జీవించిన సమాజం పై ఉగ్రవాదులు దాడి చేయడం దుర్మార్గమని అన్నారు., కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన ఉగ్రవాద నిరోధక చర్యలు చేపట్టి శాంతిని కాపాడాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు డా. లక్ష్య నాయుడు, మౌనిక, రాకేష్ రెడ్డి, రెహమాన్, కరుణాకర్, అజీమ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మాతృభాష వల్ల విజ్ఞానము వస్తుందని , భాష పట్ల పూర్వికుల సంస్కృతి సంప్రదాయాలు అవగాహనకు వస్తాయని తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇటికాల పురుషోత్తం విచ్చేసి ప్రసంగించారు. మాతృభాష తల్లితో సమానమని, పసికందుకు తల్లి పాలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు మాతృభాష అంతే అవసరమని అన్నారు. ఆంగ్ల భాషను నేర్చుకోవాలి కానీ, మన మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు. ప్రపంచంలో ఎన్ని భాషల ఉన్న , అందులో మాతృభాష గొప్పదని అన్నారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు మరియు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ.. భాష సంస్కృతులు ఒక సమాజపు ఆర్థిక పురోభివృద్ధిని ప్రభావితం చేయగలవని వివరించారు. ఒక జాతి సాంస్కృతికంగా పురోగతి సాధించాలంటే ప్రథమ భాషే కీలక పాత్ర అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయన్ ముదిరాజ్ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

# పైపు పగిలి రోడ్డుపై ఏరులైపారుతున్న మిషన్ భగీరథ నీళ్ళు...

● నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు

● రోడ్డుపై నీటిని తోడుకుంటున్న ప్రజలు

● పత్తాలేని మిషన్ భగీరథ అధికారులు

మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21)ః కుళాయి నీళ్ళు కులాయిలోనే వస్తే శుభ్రమైనా మంచినీళ్ళుగా ప్రజలు వాటిని తాగడానికి ఉపయేగిస్తారు కానీ రోడ్డుపైనే ఏరులై పారుతున్న నీటిని ప్రజలు తాగడానికి ఉపయేగించడం మూలంగా డైయేరియా,కలరా వంటి రోగాల భారిన పడుతున్నట్లు కొందరు తెలిపారు. మర్పల్లి మండల కేంద్రంలోని బీరప్ప కాలనీలోని కల్వర్టు వద్ద మిషన్‌భగీరథ పైపు లైను రొడ్డు మధ్యలో పగిలి నీరు ఏరులై రొడ్డుపైనే ప్రవహిస్తుందనీ గత కొన్ని నెలలుగా రొడ్డు పైనే ప్రజలు ఆనీటిని తాగడానికి ఉపయేగిస్తూన్నారనీ దాని వలన డైయేరి యా,కలరా వంటి భీమారీలతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నట్లు కొందరు పేర్కోన్నారు.రొడ్డు పైనే మేన్ పైపులైను పగిలి పోవడంతో కుళాయి గుండా నీరు రావడంలేదనీ రొడ్డు పైనే నీటిని తోడుకుంటున్నట్లు కొందరు తెలిపారు.నెలలు గడుస్తున్న మిషన్ భగీరథ అధికారులు కాని స్పెషల్ అధికారులు కాని పట్టించు కోవడం లేదనీ కాలనీ వాసులు కొందరు పేర్కోన్నారు.నీరు వృధాగా రొడ్డు గుండా పోతుందనీ ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనీ కొందరు తెలిపారు. నీరు వృధాగా పోవడంతో కాలనీకి వచ్చే కుళాయి నీరు రావడం లేదనీ వెంటనే మరమ్మత్తులు చేయాలనీ లేకుటంఏ వచ్చే వేసవి కాలంలో తీవ్ర నీటి ఎద్దడి నెల కొనే పరిస్థితి వస్తుందనీ కాలనీ వాసులు కొందరు పేర్కోంటున్నారు.



రోడ్డుపై పారుతున్న భగీరథ నీళ్ళు.

# కల్వర్టు పై గండి పడి నిలచిన రాకపోకలు...

★ వెంటనే బాగుచేయాలని పలు గ్రామాల ప్రజల వినతి



పెద్దేముల్ మండల రుద్రారం రహదారిపై కల్వర్టు వద్ద గండి పడిన దృశ్యం.



గండి పడిన కల్వర్టు.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 21):పెద్దేముల్ – రుద్రారం వెళ్లే రహదారిపై పెద్దేముల్ తండా సమీపం వద్ద ఉన్న కల్వర్టు పై గండి పడి వహణాల రాకపోకలు పూర్తిగ నిలచిపోయాయి. దీంతో వివిధ గ్రామాలకు వెళ్లె ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వెంటనే సంబందిత అధికారులు వెంటనే స్పందించి బాగుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. గతంలో రుద్రారం, నర్సపూర్ మీదుగ నాగులపల్లి వెళ్లె బస్సు కల్వర్టు పై గండి పడటంతో బస్సు రాకపోకలు పూర్తిగ నిలచిపోయాయి. దీంతో మండల కేంద్రానికి వచ్చె ప్రయాణికులు, పాఠశాలకు వచ్చె విద్యార్థులు గోపాల్‌పూర్ మీదుగా దారి మల్లించి మండల కేంద్రానికి వస్తున్నారు. గండి పడిన విషయాన్ని పాలకులకు, అధికారులకు పలు మార్లు విన్నవించిన ఫలితం లేదని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వెంటనే స్పందించి బాగుచేయించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రుద్రారం, నర్సాపూర్, ఇందూరుతో పాటు పలు గ్రామాలకు వెళ్లె ప్రయాణికులు ఇదే దారిపై వెళ్లడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని , వెంటనే గండి పడిన కల్వర్టును బాగుచేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మాకూర్‌లో ట్యాంకర్ ద్వార నీటి సరఫరా...

● సూర్య కథనానికి స్పందించిన అధికారులు

● ఎండలు ముదురకముందే నీటి సమస్యను తీర్చాలని ఉన్నతాధికారులకు గ్రామస్థుల వినతి

పెద్దేముల్, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 21):పెద్దేముల్ మండలం ఆత్మాకూర్ గ్రామంలో తాగునీటి కట కట అనే శీర్షికతో సూర్య దినపత్రికలో శుక్రవారం వచ్చిన వార్తకు మండల అధికారులు స్పందించారు.నీటి సమస్య ఉన్న వార్డులకు గ్రామ పంచాయతి ట్రాక్టర్ ద్వార నీటి సరఫరా చేయడం జరుగుతుందని పంచాయతి కార్యదర్శి ఎం. అర్చన గ్రామ ప్రజలకు తెలియచేశారు. ప్రస్తుతం గ్రామంలో మూడు డైరక్ట్ మోటర్‌ల ద్వార నీరు వస్తుందని, అత్యవసరం సమయంలో నీటి సమస్య రాకుండా ట్రాక్టర్ ద్వార నీరు అందచేయడం జరుగుతుందని అధికారులు తెలియచేశారు. గతంలో ఆత్మాకూర్, ఆత్మాకూర్‌తండాతో పాటు పలు గ్రామాలల్లో నీటి సమస్య అధికంగా ఉండేదని, మిషన్ భగీరథ పుణ్యంతో నీటి సమస్య తీరిందన్నారు. ఆత్మాకూర్ గ్రామానికి నీటి సరఫరా చేసే పైపులైన్ పగిలి పోవడం వల్ల నీటి సమస్య ఏర్పడుతుందని, వాటి మరమ్మత్తులకు అధికారులు నిధులు మంజురు చేశారని, ఎవరు ముందుకు రాకపోవడంతో సరైన సమయంలో మరమ్మత్తులు జరుగలేదని, త్వరలో పగిలిన పైపులైన్‌ను మరమ్మత్తులు చేసి ఎండ కాలంలో నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందని పంచాయతి ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ జర్నప్ప తెలియచేశారు. అంతేగాకుండా మండలంలోని ఏ గ్రామంలో నైన నీటి సమస్యలు ఉంటే వాటిని త్వరలో సమస్యలు తీర్చుకోవాలని ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులకు ఎంపీడీఓ ఆదేశించారు.




పెద్దేముల్ మండల ఆత్మాకూర్ గ్రామంలో ట్యాంకుల ద్వార నీటి సరఫర చేస్తున్న దృశ్యం.


# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):జల్ పల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు నవీన్ గౌడ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, జల్ పల్లి గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను మున్సిపల్ పారిశుద్ధ్య సూపర్వైజర్ బి కుమార్, సిబ్బందితో కలిసి పరిష్కరించారు. అనంతరం ప్రధాన రహదారులలో పేరుకుపోయిన మట్టిని తొలగించి, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా కృషి చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ముగియడంతో, గ్రామంలో పారిశుధ్య సమస్యలు పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. అందుకుగాను మున్సిపల్ సిబ్బందితో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు.

# చోరీ కేసును ఛేదించిన పోలీసులు

● నిందితుని అరెస్ట్... ● 9.2 తులాల బంగారు ఆభరణాల స్వాధీనం : ఎస్సై వెంకటేష్.




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) ఆమనగల్లు పట్టణంలోని గాంధీనగర్ కాలనీ కి చెందిన రొయ్యల లక్ష్మమ్మ ఇంట్లో గత నెల 30వ తేదీన జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. కేసులో నిందితుడైన నేనావత్ చంద్రమోహన్ ను శుక్రవారం అరెస్టు చేసి అతని వద్ద 9.2 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. తాళం వేసిన ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడిన నిందితుడు బీరువా తాళం పగలగొట్టి అందులో దాచిన బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్స్ రవి నాయక్, శివ లను సిఐ ప్రమోద్ కుమార్ అభినందించారు.

# జెపిదర్గా, ఇన్ముల్‌నర్వల్లో ముమ్మరంగా పోలీసు తనిఖీలు

● శంషాబాద్ ఏసిపి, కొత్తూర్ పోలీసులు, ఎస్ఓటి, షీటీమ్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సోదాలు ● 4 బెల్ట్ షాపులు, ఇద్దరు గుట్కా విక్రేతలపై కేసు నమోదు



కార్డన్ సెర్చ్‌లో పోలీసులు, అధికారులు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 21):కొత్తూర్ మండలం జె.పి దర్గా, ఇన్ముల్‌నర్వ గ్రామాలలో శుక్రవారం శంషాబాద్ ఏసిపి, ఎస్ఓటి, షీటీమ్స్, కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావుల సంయుక్త ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా చేపట్టిన ఈ తనిఖీల్లో అనుమతి లేకుండ మద్యం కలిగివున్న నలుగురిపై, ప్రభుత్వ నిషేదిత గుట్కా విక్రయాలు జరుపుతున్న ఇద్దరిపై కేసులు నమోదుచేసినట్లు సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఈ తనిఖీల్లో కొత్తూర్ సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, మురళి, పోలీసు సిబ్బందితో పాటు ఎస్ఓటి, షీటీమ్స్ బృందాలు పాల్గొన్నాయని సి.ఐ వివరించారు.

# మాతృభాష అమ్మ వంటిది...

● కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్..

● కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు...



మాతృభాష దినోత్సవ వేడుకలో మాట్లాడుతున్న దేవి కిషన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21)ఃమాతృభాష అమ్మ వంటిదని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ..మనిషి జీవితంలో మొదటిగా నేర్చుకొనే భాష మాతృభాష, అమ్మమాట మాతృభాష అన్నారు. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్లే మాతృ భాషను కూడా కాపాడుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.